



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

సమస్యలను ఉత్పన్నం కానీయొద్దు

◆ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు వంద శాతం పనిచేయాలి

◆ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్నికలకు సంబంధించి అందించిన సూచనలు పాటించి సమస్యలు ఎక్కువగా ఉత్పన్నం కాకుండా ప్రతి పనినీ పూర్తి చేసేందుకు 24 గంటల సమయాన్ని డెడ్‌లైన్‌గా భావించి పనిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఒ జి.రామకష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ఆర్ఒలు వంద శాతం పనిచేయాలన్నారు. 24 గంటల గడువులోపు నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఇచ్చిన సూచనలను పూర్తి చేయాలన్నారు. సంబంధిత ఆర్ఒలకు జిల్లా అధికారులు అవసరమైన సమన్వయం, సహకారం అందించాలన్నారు. ఏ సమస్య వచ్చినా జెడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్, డిఆర్ఒలు అందుబాటులో ఉంటారన్నారు. సమస్యలను వారి దష్టికి తీసుకుని వెళ్లి వెంటనే పరిష్కరించాలన్నారు. నోడల్ అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో సీజర్స్ నమోదుపై నిఘా పెట్టాలని, ముఖ్యమైన మూమెంట్స్, సంఘటనలను గుర్తించాలన్నారు. మద్యం, డ్రగ్స్ లాంటి సీజర్స్ కూడా నమోదు చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల రిపోర్టులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఏరోజుకారోజు పంపించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, రాంభూపాల్ రెడ్డి, వెన్నెల శ్రీను, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల్లో కట్టుదిట్టంగా ఏర్పాట్లు

సాధారణ ఎన్నికల కోసం జెఎన్‌టియులో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల్లో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికల దష్ట్యా ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను పరిశీలించి కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో చిన్న టేబుల్స్ ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు ఎలా వస్తారు, ఏజెంట్లు వెళ్లేందుకు, టేబుల్స్ ఏర్పాటుకు, ఇతర అన్ని ఏర్పాట్ల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు.

కరువు నీడన ఉగాది

◆ కనిపించని పండుగ సందడి ◆ కొత్త ఏడాదిపైనే ఆశలన్నీ..



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉగాది పండుగ అంటేనే పల్లె పండుగ. అనంతపురం జిల్లాలో అన్ని పండుగల కంటే ఉగాది పండుగను గొప్పగా జరుపుకోవడం ఆనవాయితీ. కొత్త బట్టలు, పిండి వంటలు చేసుకోవడంతో పల్లెల్లో ఎక్కడలేని సందడి నెలకొంటోంది. ఈ సందర్భంగా వసంతాలు రంగులు చల్లుకోవడం వంటివి గ్రామాలు జరుగుతుంటాయి. మరి కొన్ని గ్రామాల్లో గ్రామీణ పోటీలు జరుగుతుంటాయి. ఏడాది ప్రాంరంభానికి సూచికంగా ఎంతో ఉత్సహంగా జరుపుకునే ఈ పండుగ ప్రస్తుతం కళ తప్పింది. గతేడాది నుంచి నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. తీవ్రమైన కరువు పరిస్థితులు ఈ ఏడాది నెలకొన్నాయి. దీంతో పంటలు సక్రమంగా వేయలేకపోయారు. వేసినా దిగుబడి వచ్చింది నామ మాత్రమే. ఆదాయం లేకపోవడంతో చేతిలో డబ్బుల్లేక ఉన్న కాడికి సర్దుకునే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పండుగకు కొత్త బట్టల్లేవు...పిండి వంటల్లేవన్నట్టుగా సాగుతోంది. కరువు నీడన ఉగాది పండుగ నిలిచింది.

కొత్త సంవత్సరంపై ఆశలు

ఉగాది పండుగతోనే తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఈ పండుగ రోజున అంతా పంచాంగాలు చూసుకుని తమ రాశీ ఫలాలు ఈ రకంగా బాగున్నాయనికుని కొత్త ఆశలతో ఉత్సాహపడుతూ కనిపిస్తారు. ఈ పండుగతోనే వాతావరణంలో మార్పుల ప్రభావం ఉంటుంది. ఈ సమయంలో పడే తొలకరివానలతో వచ్చే ఖరీఫ్‌కు సమయత్తమయ్యేందుకు రైతన్న సిద్ధమవుతాడు. ఈ ఏడాది అయినా మంచి వర్షాలు పడి పంటలు బాగా పండాలని కోరుకుంటూ ఎద్దులతో వెళ్లి పొలాల్లో వ్యవసాయ పనులను మొక్కుబడినైనా ప్రారంభించి రావడం ఆనవాయితీ. ఈ ఏడాది ఎన్నికలు కూడా రావడంతో వచ్చే ఏడాదిలోపు ఏర్పడే కొత్త ప్రభుత్వమైనా రైతుల వైపు కాస్త దయదలచి చూస్తుందన్న నమ్మకంతో ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడులకు రాయితీలు, నష్టపోతే ఆదుకునే ప్రభుత్వాలు రావాలని కోరుకునే రోజు ఇది. నాయకులు గ్రామాల్లో పండుగ సందడికి సిద్ధమయ్యారు. పండుగ సమయంలో గ్రామాలకెళ్లి ప్రత్యేక పూజలు చేసి తాము కోరుకున్న ప్రభుత్వం రావాలని వేడుకునే పనిలో అభ్యర్థులు ఉన్నారు. ఆ మరుసటి రోజు ముక్కుకు మాత్రం కావాల్సినంత సాయం అందించేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు సిద్ధమయినట్లు కన్పిస్తోంది.



వర్షం లేక పంట ఎండిపోవడంతో గొర్రెలకు మేతగా వదిలేసిన వేరుశనగ పంట (ఫైల్ ఫొటో)

కొత్త బట్టల్లేవు..పిండ వంటలూ అంతంత మాత్రమే

చేతిలో చల్లిగవ్వ లేకపోవడంతో కొత్త బట్టలు కొనడం కంటే ఉన్న వాటితో సర్దుకునే పనిలో జనం ఉన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో పిండి వంటలు చేసుకోవడం కూడా భారమయ్యే పరిస్థితులుంన్నాయి. దీంతో చేసుకోవడం కంటే ఇంటికి అవసరమైన మేరకు బయట దుకాణాల్లో తెచ్చుకుని సర్దుకుంటే సరిపోతుందన్న ఆలోచనలోనున్నారు. దీంతో ప్రధాన పట్టణాలన్నింటిలోనూ ఓళిగ కేంద్రాల వద్ద షామియానాలు వంటివి వేసి ఏర్పాట్లు చేసి ఉన్నారు. కొంత మంది ముందుగానే ఆర్డర్లు ఇచ్చి ఉన్నారు.

ఏపీ ఈసెట్-2024కు 26,436 దరఖాస్తులు

◆ 15 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశం

◆ ఏపీ ఈసెట్ ఛైర్మన్ జివిఆర్.శ్రీనివాసరావు

ప్రజశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్-2024 పరీక్షకు 8వ తేదీ నాటికీ 26,436 దరఖాస్తులు అందాయని ఏపీ ఈసెట్-2024 ఛైర్మన్ జివిఆర్.శ్రీనివాస రావు, కన్వీనర్ పిఆర్.భానుమూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. రూ.500 అపరాధ రుసుంతో ఈ నెల 22వ తేదీ వరకు, రూ.2000 అఫరాధ రుసుంతో ఈ నెల 29, రూ.5000 అపరాధ రుసుంతో మే నెల 2వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఏపీ.ఈసెట్ 2024 పరీక్ష మే 8వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2,30 గంటల నుంచి 5.30 గంటలకు వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న ఎన్‌డిఎ సమన్వయ కమిటీ నాయకులు

రాష్ట్రంలో 'కూటమి'దే అధికారం

ఎన్‌డిఎ సమన్వయ కమిటీ నేతలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో అరాచకమైన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడం, డబుల్ ఇంజన్ సర్కార్‌ను స్థాపించుకునేందుకు ప్రజలు సంసింద్ధమయ్యారని ఎన్‌టిఎ కూటమి సమన్వయ కమిటీ నాయకులు కాలువ శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న ఎస్ఆర్ గ్రాండ్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులంతా కలిసి పార్లమెంట్ పరిధిలోని తాజా రాజకీయ పరిస్థితులు, ఎన్నికల సన్నద్ధతకు ఆయా నియోజకవర్గంలో జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షించామన్నారు. మూడు పార్టీలు ఉమ్మడిగా పని చేసి ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఎన్‌డిఎ అభ్యర్థులను తిరుగులేని మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. అలాగే అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మినారాయణను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని నిర్ణయించామన్నారు. దానికి అనుగుణంగా ఎన్నికల వ్యూహాల రచనలో మూడు పార్టీల భాగస్వామ్యం ఉండాలని, వాటి అమలులో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అనుభంద విభాగాల ప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని తీర్మాణించామన్నారు. ఐదేళ్లలో అరాచక పానల చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని తెలిపారు. జగన్‌రెడ్డిని ఎప్పుడెప్పుడు దింపుదామా, చంద్రబాబు నాయుడు వంటి చల్లని పరిపాలన తెచ్చుకుందామని ప్రజలు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, అమిలినేని సురేంద్రబాబు, జనసేన నాయకులు టిసి.వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలవని కూటమిపొత్తు..!

◆ రాయదుర్గంలో ఎవరికి వారే ◆ ఒకే కూటమిలో ఉన్నా కలవని కాపు, కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం



కాలవ శ్రీనివాసులు



కాప రామచంద్రారెడ్డి

రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ, లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. ఆ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు పార్టీలు కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్నాయి. రాయదుర్గం అసెంబ్లీ అభ్యర్థిగా కూటమి తరపున తెలుగుదేశం పార్టీ నుంచి కాలవ శ్రీనివాసులు ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు. కాలవను అభ్యర్థిగా ప్రకటన చేయక ముందు నుంచి సుమారు రెండు నెలలుగా శ్రీనివాసులతోపాటు జనసేన రాయదుర్గం నియోజకవర్గం ఇన్‌ఛార్జి మంజునాథ్ గౌడ్‌తో కలిసి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అయితే బిజెపి ఇంతవరకు ప్రత్యక్షంగా కూటమి అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. కాలవ శ్రీనివాసులుకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి వైసిపిని వీడి ఇటీవలే బిజెపిలో చేరారు. బిజెపి అగ్ర నాయకులను, ప్రధానమంత్రిని మాజీ ఉపరాష్ట్రపతిని, తెలంగాణ మాజీ గవర్నర్‌ను సైతం ఆయన కలిశారు. రాయదుర్గంలో మాత్రం ఇంత వరకు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులును కలవలేదు. శ్రీనివాసులు కూడా బిజెపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డిని కలవలేదు. కాపు బిజెపిలో చేరాక కొందరు స్థానిక బిజెపి నేతలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఆత్మీయ సమావేశం నిర్వహించి కాపును ఘనంగా సత్కరించారు. రెండు నెలల క్రితం వరకు కాపు రామచంద్రారెడ్డి, కాలవ శ్రీనివాసులు ఇద్దరూ బద్ధ శత్రువులుగా ఉన్నారు. నిత్యం మీడియా ద్వారా ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకునేవారు. వ్యక్తిగత దూషణలకు సైతం పాల్పడేవారు. కాపు బిజెపిలో చేరిన తరువాత ఆయన మాట తీరులో కొంత మార్పు వచ్చింది. కాలవ తనకు రాజకీయ ప్రత్యర్థి కానీ, శత్రువు కాదని మీడియా ముఖంగా ప్రకటించారు. త్వరలో తాను ఉన్నత స్థానంలో ఉంటానని తాను నలుగురికి సాయం చేసేలా ఎదుగుతానని తెలియజేశారు. కాపు వైసిపిని వీడాక రాయదుర్గం, కళ్యాణదుర్గంలోనూ తాను, తన కుటుంబ సభ్యులు లేదా సన్నిహితులు ఎన్నికల బరిలో ఉంటారని ప్రకటించారు. వ్యక్తిగతంగా కానీ లేదా ఏదైనా పార్టీ తరపున కానీ పోటీ చేస్తామన్నారు. ఈ రెండు దుర్గాలు తమకు రెండు కళ్లు లాంటివన్నారు. కాంగ్రెస్ నాయకులను సైతం కలిసి టికెట్ కోసం ప్రయత్నించారు. అయితే కాంగ్రెస్ నుంచి ఆయనకు సరైన పిలుపు లభించలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో అనూహ్యంగా బిజెపిలో చేరారు. ప్రస్తుతం కర్నాటక రాష్ట్రంలో బిజెపి తరపున ఎంపీ టికెట్ కోసం ఆయన ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రాయదుర్గంలో మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొనడం లేదు. కాపు కూటమి తరపున తనకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే అది తనకు నష్టం కలిగిస్తుందని కాలవ శ్రీనివాసులు భావిస్తున్నారు. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాపు రామచంద్రారెడ్డి కూడా రాయదుర్గంలో స్థానిక రాజకీయాల పట్ల ఆసక్తి కనబరచడం లేదు. అందుకే ఇంతవరకు ఆయన కాలవ శ్రీనివాసులును కలిసే ప్రయత్నం చేయలేదనే చర్చ జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాయదుర్గం రాజకీయాల్లో రాబోవు రోజుల్లో ఏ మార్పులు సంభవిస్తాయో అని ఓటర్లు భావిస్తున్నారు.

వైసిపికి మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి గుడ్‌బై

◆ ఆమె కుమారుడు కూడా.. ◆ మూడు రోజుల క్రితం కుమార్తె రాజీనామా

ప్రజాశక్తి-పుట్లూరు



శమంతకమణి

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంకు చెందిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి వైసికి రాజీనామా చేశారు. ఆమె కుమారుడు అశోక్‌తో కలిసి వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. గత నాలుగు రోజుల క్రితం శమంతమని కూతురు, మాజీ ఎమ్మెల్యే యామినిబాల వైసికి రాజీనామా చేశారు. శమంతకమణి కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1989 నుంచి 1991 వరకు మంత్రిగా సేవలందించారు. ఆ తరువాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టిడిపిలో చేరారు. 2014లో శమంతకమణి కూతురు యామినీబాల శింగనమల టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2019లో వీరి కుటుంబానికి టిడిపి టికెట్ ఇవ్వలేదు. దీంతో వైసిపి అధికారం వచ్చిన తరువాత శమంతకమణి తన కూతురు, కుమారునితో కలిసి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. 2024లో వైసిపి టికెట్ ఆశించినా వీరికి దక్కలేదు. దీంతో శమంతకమణి కుటుంబ సభ్యులు అందరూ వైసిపికి రాజీనామా చేశారు.



తాగునీటి కోసం బిందెలను క్యూలో ఉంచిన ఉద్దేహాల్‌వాసులు

పండుగ పూటా.. నీటికష్టాలు..!

బొమ్మనహాల్ : పండుగల పూట కూడా ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు.. మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో నెలరోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలోనే ఒకవైపు ఉగాది, మరోవైపు రంజాన్ పండుగలు రావడంతో ప్రజల కష్టాలు మరింత పెరిగాయి. పండుగలు కావడంతో తాగేందుకు, ఇళ్ల శుభ్రం చేసుకోవడానికి వారు పడుతున్న కష్టాలు అన్నీ, ఇన్నీ కావు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని ఉద్దేహాల్ వాసులు కోరుతున్నారు.

విజన్ అంటేనే చంద్రబాబు

సంపద సృష్టించడం.. సద్వినియోగం చేయడం 'బాబు'కు తెలుసు-టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



ప్రజలకు నమస్కరిస్తున్న టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

'విజన్ అంటే చంద్రబాబు.. చంద్రబాబు అంటే విజన్' అని.. రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం లోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ పాలనలో అధోగతిపాలైన రాష్ట్రాన్ని కాపాడలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఎందుకంటే చంద్రబాబుకు రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలి.. సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా ఇవ్వాలన్న దానిపై కచ్చితమైన ప్రణాళికతో ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదాయం, ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే హామీలు ఇచ్చారన్నారు. తాము చెప్పిన ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు చేరుస్తామన్నారు. పింఛన్ల విషయంలో వైసిపి శవ రాజకీయాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి విషయంలో 29వేల మంది రైతులు.. 35వేల ఎకరాల భూమిని ఇచ్చారని, దీని ద్వారా రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్రానికి గణనీయమైన ఆదాయాన్ని పొందే విధంగా చంద్రబాబు ప్రణాళిక చేశారన్నారు. కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడన్నారు. టిడిపి ప్రభుత్వం ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందని గుర్తు చేశారు. మరోవైపు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలో ముస్లిములపై దాడులు జరిగాయన్నారు. ఏప్రిల్ 4న నమాజ్ చేసి తిరిగి వస్తున్న ముస్లిం మహిళపై వైసిపి నేత శ్రీనివాసరెడ్డి దాడికి పాల్పడ్డాడన్నారు. మైనార్టీలపై వైసిపి చేస్తున్న అరాచకాల వల్ల మిస్బా, అబ్దుల్ సలీమ్‌ల కుటుంబం కూడా ప్రాణాలు కోల్పోయిందన్నారు. మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ల అమలుకు టిడిపి హామీ ఇస్తోందన్నారు. ఐదేళ్ల కాలంలో వైసీపీ ముస్లింల కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. ప్రజల్ని అన్ని విధాలుగా మోసం చేసిన జగన్‌రెడ్డి అధికారం దిగగానే.. టీడీపీ పక్కా ప్రణాళికతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతుందని దగ్గుపాటి స్పష్టం చేశారు.

మున్సిపల్ కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలి

మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్మికులు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. వివిధ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నగరంలో కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్, ఎంపాయిస్ ఫెడరేషన్ నాయకులు ఆప్కాస్ జనరల్ మేజేనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కళ్యాణదుర్గం, తాడిపత్రి, రాయదుర్గంలలో చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు. అలాగే మున్సిపల్ కార్మికుల ఇపిఎఫ్‌లో ఉన్న తప్పులను సరిచేయాలని, ఇఎస్ఐ అమలుగాని చోట అమలు చేయాలని, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఐఎఎస్ అధికారుల రిపోర్టును ఫైనాన్స్ నుంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు జనరల్ మేజనేర్‌స్పందిస్తూ ఆయా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, మరియమ్మ, నాయకులు కృపమ్మ, రామాంజి, ఆంజనేయులు, పుల్లన్న, పాల్గొన్నారు.



ఆప్కాస్ జనరల్ మేజేర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

వందరోజులు పనిదినాలు కల్పించాలి : ఏపీడీ

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని ప్రతికూలీకీ వంద రోజులు పని కల్పించేందుకు ఉపాధి సిబ్బంది కృషి చేయాలని ఎపిడి అనురాధ సూచించారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది బడ్జెట్‌కు సంబంధించి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో పనికి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రచారాల్లో పాల్గొనే సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకుని ప్రవర్తించాలన్నారు. కోడ్ ఉల్లంఘనలకు తావులేకుండా చూసుకోవాలన్నారు. వేసవిలో కూలీలు పనులు జరిగే చోట నీడ కోసం షామియానాలు, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ యర్రప్ప, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎపిడి అనురాధ

ఎవరితోనూ అగౌరవంగా వ్యవహరించలేదు

మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్



ప్రజాశక్తి-రాయదుర్గం

తాను రాయ దుర్గంలో ఎవరితోనూ అగౌరవంగా, దురుసుగా వ్యవహరించలేదని మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ తెలిపారు. సోమవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం తాను ఎన్నికల శిక్షణ శిబిరంలో ఉండగా 6వ వార్డులో తాగునీటి ఎద్దడితో ప్రజలు గొడవ పడుతున్న విషయం తన దృష్టి వచ్చిందన్నారు. ట్యాంకర్ నీటి పంపిణీ విషయంలో గొడవ జరగడంతో తాను, ఎఇ, ట్యాంకర్ డ్రైవర్, నీటిని పైపు ద్వారా నేరుగా పట్టుకున్న ఇంటి యజమానిని మందలించినట్లు చెప్పారు. అంతేకాని తాను మద్యం తాగలేదన్నారు. అంతేగాకుండా మీడియా పట్ల కూడా దురుసుగా వ్యవహరించలేదన్నారు. నీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే నెంబర్‌తో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని మున్సిపాలిటీలో ఏర్పాటు చేశారన్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు 6వ వార్డులో నీటి ట్యాంకర్లను పెంచినట్లు తెలిపారు. ఆ నీరు సరిపడకపోవడంతో మరో రెండు ట్యాంకర్లు పంపి నీటి సమస్యను పరిష్కరించినట్లు వివరించారు.

సేవాగుణాన్ని అలవర్చుకోవాలి : ఆల్‌మేవా

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్‌మేవా) జిల్లా అధ్యక్షులు షేక్షావలి సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆదివారం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న మదరసా సాజిదా వద్ద ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం మైనార్టీ మహిళలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్‌మేవా జిల్లా అధ్యక్షులు వై.షేక్షావలి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం దానధర్మాలు, సేవా కార్యక్రమాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. స్తోమత కలిగిన వారు ఫిత్రా, జకాత్‌తోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తమ అసోసియేషన్ నేతృత్వంలో ప్రతి ఏడాది అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉద్యోగులు సామాజిక బాధ్యతతో ఇతరులకు తమవంతు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్‌మేవా నాయకులు జీలాన్, అన్వర్, ఫక్రుద్దీన్, సయ్యద్‌హుస్సేన్, మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.


భోజన ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న ఆల్‌మేవా నాయకులు

గుత్తిలో 'వైసిపి ఆత్మీయ పలకరింపు'

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని 8, 24వ వార్డుల్లో వైసిపి నాయకులు సోమవారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా యువనేత, కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షులు సిబి.మంజునాథరెడ్డి, సీనియర్ నాయకులు బి. శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరా, మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి, జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, బి.రాజ్‌కుమార్‌రెడ్డి, బేడల వెంకటరాముడుతో పాటు పలువురు నాయకులు ఇంటింటికీ వెళ్లి నవరత్న పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా మాలగుండ్ల శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి బి.రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు ఫారూఖ్, అరవింద్, వరద, శివ, నరేష్, రమణ, నాయకులు సివి.రంగారెడ్డి, గురుప్రసాద్, ఎం.రంగస్వామి, అంజన్ ప్రసాద్, గ్యాస్ రంగా, బోయగడ్డ రాము, డి.మహబూబ్‌బాషా, డి.షఫీ, ఖురేషీఅన్వర్, దాదాపీర్, సునీల్, పి.రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

జనం మద్దతు వైసిపికే: వీరాంజనేయులు

ప్రజాశక్తి-నార్పల

ప్రజలందరి మద్దతు వైసిపి అధినేత జగన్‌కే ఉందని, వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని నర్సాపురం, ఎస్‌టీ కాలనీ, నీలితొట్టిపల్లి, దుగుమర్రి, తుంపెర, గంగనపల్లి, గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం ఇలాగే కొనసాగలంటే జగన్‌ను మరోసారి సిఎంను చేసుకునేందుకు మనమంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జగనన్న పాలనలో సమాజంలోని అన్నివర్గాలకూ సమన్యాయం జరుగుతోందన్నారు. కావున ప్రజలందరూ వైసిపికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపిపి నాగేశ్వరరావు, సింగిల్‌విండో ఛైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మొరుసు సంజీవరెడ్డి, దిద్దికుంట కేశవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

వడదెబ్బపై అవగాహన

నార్పల : మండల పరిధిలోని బొండలవాడ విలేజ్ హెల్త్‌క్లినిక్ సిబ్బంది సోమవారం వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలని, నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, ఒఆర్ఎస్ ఎక్కువగా తాగాలని సూచించారు. అయితే శీతల పానీయాలు తాగరాదన్నారు. ఎండలో ఎక్కువసేపు ఉండరాదదన్నారు. తద్వారా వాంతులు, విరేచనాలు కలగడం, తలనొప్పి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సూపర్‌వైజర్ శ్రీరాములు, కిరణ్‌కుమార్, చంద్రకళ, వరలక్ష్మి, 104 సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

అన్నదానం

పుట్లూరు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వద్ద సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు పుల్లమనాయుడు, ఆర్.ఓబులేసు, నాగమల్లారెడ్డి, ఎం.హరినాథ్‌రెడ్డి, కె.రామచంద్రారెడ్డి, కుందూ శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలకు న్యాయం చేయాలి

ఆత్మీయ సమావేశంలో ముస్లిముల ఆవేదన

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని మైనారిటీలకు గతంలో మాదిరి కాకుండా ఇపుడైనా తమను గుర్తించి న్యాయం చేయాలని పలువురు ముస్లిములు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి స్వగృహంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు సాంబశివారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిములు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తాము వైసిపిని ఎంత అభిమానించినా తమకు అవమానమే మిగిలిందన్నారు. ముఖ్యంగా మండలంలో మైనార్టీలు మగవారే లేరు అన్న విధంగా ఏకపక్షంగా ఒక మహిళను కోఆప్షన్ సభ్యురాలిగా చేసి మైనార్టీలందరినీ ఘోరంగా అవమానించారన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మైనార్టీ నాయకులు, మాజీ సర్పంచి ఖాదర్‌వలిఖాన్, మాజీ కోఆప్షన్ సభ్యులు బాషా, మార్కెట్ యార్డు డైరెక్టర్ అమీర్‌బాషా, మైనార్టీ నాయకులు జిలాన్‌బాషా, యువ నాయకులు సోహెల్ దాదాపీర్ నౌషాద్ తదితరులు విజ్ఞప్తి చేశారు. అలాగే రానున్న ఎన్నికల్లో విభేదాలన్నీ పక్కన పెట్టి మరోసారి జగన్‌ను సిఎం చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇందుకు స్పందించిన సాంబశివారెడ్డి, సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన పరిణామాలు అందరికీ తెలుసు అన్నారు. వాటిపై చర్చించడానికే ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గతంలో జరిగిన ఘటనలను పునరావృతం కానీయమని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


వైసిపి నాయకులను నిలదీస్తున్న ముస్లిము నాయకులు

టిసి.వరుణ్‌ను కలిసిన టిడిపి ఎంపీ అభ్యర్థి 'అంబికా'

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని రామ్‌నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో టిడిపి అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ సోమవారం జనసేన అధ్యక్షులు టిసి వరుణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన విజయానికి సహకరించాలని అంబికా కోరారు. ఇందుకు టిసి వరుణ్ స్పందిస్తూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయంలో జనసేన పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. అనంతపురం పార్లమెంట్ వ్యాప్తంగా అని నియోజకవర్గాల్లో తమ సహకారం మీకు అందిస్తామన్నారు. అనంతరం ఒకరి నొకరు సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పొదిలి బాబురావు, అంకే ఈశ్వరయ్య, కుమ్మర నాగేంద్ర, ఇండ్ల కిరణ్‌కుమార్, సిద్ధు, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, సదానందం, ఎసిఎఫ్ వ్యవస్థాపకులు నేత్ర శీనా, నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్‌హుస్సేన్, కుమ్మర మురళి, సంపత్, బళ్లారి అశోక్, ఆకుల అశోక్, గొంది శ్రీనివాసులు, ఎంసీ.బాలన్న సీనియర్ అడ్వకేట్, నాగరాజు, వరుణ్, డాలర్ మధు, హిద్దు, హరి, బళ్లారి అనిల్, నౌషాద్, వంశీ, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.


జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్‌ను సన్మానిస్తున్న టిడిపి ఎంపీ అభ్యర్థి 'అంబికా' లక్ష్మీనారాయణ

మోసాలకు కేరాఫ్ 'పయ్యావుల'

బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెవి రమణ

ప్రజాశక్తి-వజ్రకరూరు

అబద్ధాలు, మోసాలకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ చిరునామా అని బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెవి.రమణ, ఐటీ వింగ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సత్యంరెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యమైతే 2014–15లో, అంతకు మునుపు కేశవ్ ఎమ్మెల్యేగా పని చేసిన ఏళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి, బిజెపి నాయకులు చెబుతున్నట్లు డబుల్ ఇంజిన్ కాదని.. ట్రబుల్ ఇంజిన్ అని ఎద్దేవా చేశారు. 2014లోనే రాష్ట్ర ప్రజలకు తెలిసిపోయి 2019లో 23 సీట్లకు పరిమితం చేశారన్నారు. ఈ డబుల్ ఇంజన్ 2014లో కూడా కలిసి ప్రభుత్వాన్ని నడిపిందని, మరి ఎందుకు విడిపోయారో కేశవ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే డబుల్ ఇంజన్‌లో ఉన్న ఒక ఇంజన్ సారథి మోదీ అప్పట్లో రాష్ట్రానికి వచ్చి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును ఏటీఎంగా చేసుకున్నారని చెప్పలేదా..? మరో ఇంజన్ సారథి చంద్రబాబు మోదీ ఉగ్రవాది, మతోన్మాది, దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని, భార్యను చూడలేని వాడు దేశాన్ని పాలించగలడా? అని దూషించుకోలేదా.. అని నిలదీశారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని జతకట్టారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేశవ్ చెబుతున్న డబుల్ ఇంజన్ ట్రైన్‌ను ప్రజలు ఎందుకు ఎక్కాలో కేశవ్ సమాధానం చెప్పాలన్నారు. ఉరవకొండ ప్రజలు పయ్యావుల కేశవ్ చెబుతున్న అబద్ధాలను నమ్మే స్థితిలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెవి రమణ

ఎన్నికల నియమావళిని పాటించాలి

రిటర్నింగ్ అధికారి రాణీసుస్మిత

ప్రజాశక్తి-కళ్యాణదుర్గంరూరల్

ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరి పాటించాలని రిటర్నింగ్ అధికారి రాణీసుస్మిత సూచించారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. దీని దృష్ట్యా నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల ఖర్చు, అభ్యర్థుల ఆస్తుల వివరాలు తదితర నిబంధనలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి అంశాన్నీ అనుసరించుకోవాల్సి ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి ముందస్తుగా అనుమతి పొందాలన్నారు. ఎన్ని వాహనాలు వినియోగించాలి.. ఉదయం ఎన్ని గంటల నుంచి ప్రచారం ప్రారంభించాలి.. అనే విషయాలను తెలియజేయాలన్నారు. పాఠశాలలు, ఆలయాల్లో ప్రచారం చేయరాదన్నారు. కులమతాలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైసిపి, సిపిఐ, నాయకులు పాల్గొన్నారు.


రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి రాణీసుస్మిత

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : తోపుదుర్తి

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వానికి మరో అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి ఆదివారం మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ముందుగా గ్రామంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ కూడలిలో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ 2014లో టిడిపి మ్యానిఫెస్టోలో 600కుపైగా హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చిన ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అయితే సిఎం జగన్ మాత్రం 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత చాటుకున్నారన్నారు. ఇప్పుడు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అధికారం కోసం ప్రజలను మభ్య పెట్టేందుకు ఒకటిగా వస్తున్నాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండా ఆ దుష్ట కూటమిని చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజలకు నమస్కరిస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

టిడిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలు ఎప్పుడో ఫిక్స్ అయి సిద్ధంగా ఉన్నారని, వైసీపీ నాయకులే ఇంకా డైలమాలో ఉన్నారని టీడీపీ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 44, 45వ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. టీడీపీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు జనసేన నాయకులు కూడా పెద్ద ఎత్తున ఈ ప్రచారంలో పాల్గొన్నారు. బాబు సూపర్–6 పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. 1, 2, 3వ రోడ్డులో వివిధ వర్గాల వారిని కలుసుకుంటూ ముందుకు సాగారు. బ్రాహ్మణులతో కలసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. మరోవైపు చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వారి వద్దకు వారి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీల్లో ఎక్కడ చూసినా అనేక సమస్యల్ని దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. మీరైనా మా సమస్యలు పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని మొత్తం అభివృద్ధి చేసినట్టు వైసీపీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం డజన్ కొద్దీ సమస్యలు ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు జె.ఎల్ మురళి, రాష్ట్ర బుగ్గయ్య చౌదరి, మాజీ మేయర్ మదమంచి స్వరూప, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, చంద్రదండు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి, మాజీ కార్పొరేటర్లు రాజా రావు, పావురాల శేఖర్, మైనార్టీ నాయకులు ఫయాజ్, తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు లింగారెడ్డి, టిడిపి నాయకులు నెట్టం బాలకృష్ణ, గంగవరం బుజ్జి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పండ్ల వ్యాపారితో మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గుత్తి : మండలంలోని లచ్చానుపల్లి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు గుంతకల్లు మండలం కొంగనపల్లి గ్రామానికి చెందిన బోయ హుసేనమ్మ(45) ఉగాది పండుగ నిమిత్తం సరుకుల కొనుగోలుకు గుత్తికి వచ్చింది. పండుగ సరుకులు కొనుగోలు చేసి తిరిగి స్వగ్రామానికి ఆటోలో బయలుదేరింది. ఆటో లచ్చానుపల్లి గ్రామం వద్దకు రాగానే గుంతకల్లు వైపు నుంచి గుత్తికి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో కూర్చున్న హుస్సేనమ్మ ఎగిరిపడి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతిచెందింది. మైనాపురం తండాకు చెందిన ద్విచక్ర వాహనదారుడు కూడా ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న వైసిపి యువనేత, కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షులు సిబి. మంజునాథ్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఫోటోలు

40 ట్రాక్టర్ల గడ్డివామి దగ్ధం

ఆత్మకూరు : మండల పరిధిలోని పాపంపల్లి గ్రామంలో 40 ట్రాక్టర్ల వరిగడ్డి వామి ఆదివారం రాత్రి దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన రైతు శ్రీనాథ్‌రెడ్డి పశువుల మేపు నిమిత్తం దాదాపు 40 ట్రాక్టర్ల వరిగడ్డిని వామిగా ఏర్పాటు చేసుకున్నాడు. ఈనేపథ్యంలో ఉన్నట్టుండి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో గడ్డివాములకు నిప్పు అంటుకుంది. గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేలోపు గడ్డివాములు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. దీంతో దాదాపు రూ.6 లక్షల వరకూ నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు.


కాలి బూడిదైన గడ్డివామి


టిడిపిలో చేరిన నాయకులో బండారు శ్రావణిశ్రీ

టిడిపిలో పలువురు చేరిక

శింగనమల : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సొంత గ్రామం మండలంలోని బండమీదపల్లిలో 50 కుటుంబాలు సోమవారం టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు ద్వారానే వడ్డెర, దళితుల సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు. అంతేగాకుండా బండారు శ్రావణిశ్రీ గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పిఎల్ లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మారుతీనాయుడు, చిదానందనాయుడు, మాజీ మండల కన్వీనర్ చితంబరిదొర, గుర్రం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

నార్పల : వైసిపి నాయకులు మొరుసు రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో ముస్లిములకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ప్రభుత్వ సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, వైసిపి అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకవర్గ పరిశీలకులు రమేష్‌రెడ్డి, మొరుసు సోదరులు రమణారెడ్డి, సంజీవరెడ్డి, నాయకులు నిట్టూరు రఘునాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, కేశవరెడ్డి, డొక్కా కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, వీరనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు

ఆర్థికసాయం

పుట్లూరు : మండల పరిధిలోని కడవకల్లు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి నాయకులు పెద్దయ్యకు టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర నాయకులు ఎంఎస్ రాజు సోమవారం ఆర్థికసాయం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న ఎంఎస్.రాజు అనంతపురంలోని సవీరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దయ్యను పరామర్శించారు. అనంతరం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

నార్పల : మండల కేంద్రంలోని సిపిఐ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమావరం కాలనీవాసులతో కలిసి ఎంపిడిఒ రాముడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో బోర్లు ఉన్న నీరు అడిగంటిపోవడంతో నీరు రావడం లేదన్నారు. వెంటనే బోర్లకు మరమ్మతులు చేసి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఎంపిడిఒ స్పందిస్తూ ఇఒఆర్‌డి శైలజారాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రవీందర్‌నాథ్‌రెడ్డితో మాట్లాడి సాధ్యమైనంత త్వరలో నీటి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్, కృష్ణమూర్తి, గఫార్, అబ్దుల్లా, హసీనా, కుమారి, బాల కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల రాజీనామా

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని డి.కొండాపురం సచివాలయం పరిధిలో పనిచేసే 9 మంది గ్రామ వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ అల్లాబకష్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు. ఎమ్మెల్యేగా మెట్టు గోవింద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికార్జున, రామన్న, తదితరులు పాల్గొన్నారు.


రాజీనామా పత్రాలను అందజేస్తున్న వాలంటీర్లు